

# మనం





## కృష్ణా-గుంటూరు

ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల





## మహాశివరాత్రి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం ముక్త్యాల లోని భవాని ముక్తేశ్వర స్వామి వారి శివరాత్రి మహోత్సవాల వాల్ పోస్టర్లను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ మంగళవారం లాంఛనంగా ఆవిష్కరించారు. పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నివాసంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు, కెసిపి సిమెంట్స్ ప్రతినిది రాంప్రసాద్ లు కలసి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భవాని ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు తదితర కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యే రాజగోపాల్ కు వివరించారు. మహాశివరాత్రి వేడుకలలో పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్ను ఎమ్మెల్యే రాజగోపాల్ ఆవిష్కరించారు.






## చిన్నారుల చేతిలో మొబైల్ కాదు పుస్తకం ఉండాలి

**ఎన్టీఆర్ జిల్లా.కలెక్టర్ డా. జి. లక్ష్మీశ      విజ్ఞానానికి విత్తనం చిన్నారుల గ్రంథ పఠనం.**

**మార్కుల కోసం పాఠ్యపుస్తకాలు చదివినా సమగ్రాభివృద్ధికి విలువైన గ్రంథాలు చదవాలి.**

**పిల్లల్ని గ్రంథాలయాలకు చేరువ చేసే ప్రయత్నాలు వేగవంతం కావాలి.**

**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** చిన్నారుల చేతిలో మొబైల్ కాదు.. పుస్తకం ఉండాలని, విజ్ఞానానికి విత్తనం గ్రంథ పఠనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వారానికి ఒక రోజు విద్యాసంస్థలన్నింటిలోనూ ఒక ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనాన్ని అలవాటు చేసేలా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమంగ - హైదరాబాద్ నుండి అమరావతికి పుస్తకంతో బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం విజయవాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బస్సు యాత్ర చేరుకుంది. ఆ బస్సుయాత్రకు కలెక్టర్ లక్ష్మీశ స్వాగతం పలికారు. బస్సుయాత్ర చేస్తున్న పుస్తక ప్రేమికుల్ని, రచయితల్ని, ఉద్యమకారుల్ని ఆత్మీయంగా పలకరించారు. బస్సు యాత్ర విశేషాలను ఉద్యమ సారథి మంచికంటిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పెరిగిపోయిన మొబైల్ కల్చర్ను తగ్గించాలంటే బుక్ రీడింగ్ ఒక్కటే మార్గమన్నారు.

వివరాలు 2 లో..

## విజయవాడ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనుల్లో చిన్న కాంట్రాక్టరులు నష్టపోకుండా ఎంపీ కేశినేని శివనాథ్ చర్యలు

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** ఆగిపోయిన బిల్లులకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి విజ్ఞప్తి చేసిన. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన గోల్డ్ మెడల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ జైన్ ఢిల్లీ విజయవాడ ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణ పనులకి సంబంధించి కాంట్రాక్టర్ మారటంతో.


వివరాలు 2 లో..



## భారత్-అమెరికా సంబంధాల్లో చారిత్రక ఘట్టం

**ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ట్వీట్**

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంపై ఏకాభిప్రాయం కుదరడం, భారత వస్తువు లపై టారిఫ్‌లను 18%కి తగ్గించడం ఇది ప్రపంచ వాణిజ్య రంగంలో భారత్ సాధించిన మహా విజయం. యూరోపియన్ యూనియన్‌తో 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' తర్వాత, ఇప్పుడు అమెరికాతో మరో భారీ ఒప్పందం -ప్రపంచ వేదికపై భారత్ దౌత్యనీతికి సాక్ష్యం. ప్రపంచ వేదికపై భారత్‌కు ఘనత తెచ్చిన గౌరవ ప్రధాని @narendramodi దూరదృష్టికి వందనం, ఈ చారిత్రక ఒప్పందానికి సహకరించిన అమెరికా అధ్యక్షుడు @realDonaldTrump కి ధన్యవాదాలు.





## డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర 510 కిలోమీటర్ల ఎనిమిదవ రోజు ప్రారంభం

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** ఎస్ వి రాజశేఖర్ బాబు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా 112 లేదా 1972కు తెలియజేయాలి. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు. డ్రోన్లు, 12,000 సీసీ కెమెరాలు, న్యాట్‌గ్రిడ్ డేటాబేస్ ద్వారా నగరంపై ఉక్కుపాదం. మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సత్యనారాయణ పురం బి ఆర్ టి ఎస్ రోడ్డులో, శారదా కళాశాల జంక్షన్ వద్ద "డ్రగ్స్ వద్దు ఆరోగ్యమైన సమాజం కావాలి" అనే నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 510 కిలోమీటర్ల డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర ఎనిమిదవ రోజు అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సైకిల్ యాత్రలో పాల్గొని, ప్రజల్లో డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా బొండా ఉమామ హేశ్వర రావు మాట్లాడుతూ. గత ప్రభుత్వాల పరిపాలనలో రాష్ట్రంలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని, ఏ రోడ్డుపై వెళ్లినా, ఏ మహిళా కేంద్రానికి వెళ్లినా గంజాయి ప్రభావం స్పష్టంగా కనిపించేదని, నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం 2019-2024 మధ్యకాలం లో భారతదేశంలో గంజాయి వినియోగం అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, దీని కారణంగా రాష్ట్రం దేశవ్యాప్తం గా క్రైమ్ రికార్డుల్లోకి వెళ్లిన పరిస్థితి ఏర్ప డిందని. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పం, స్పష్టమైన ఆదేశాలు, అలాగే సమర్థవంతమైన పోలీస్ యంత్రాంగం, నిబద్ధత కలిగిన అధికారుల కృషితో నేడు పరిస్థితి పూర్తిగా మారిందని, గంజాయి నియంత్రణపై తీసుకున్న కఠిన చర్యల వల్ల రాష్ట్రంలో క్రైమ్ రేటు దాదాపు 70 శాతం వరకు తగ్గడం ఒక చారిత్రాత్మక విజయం అని, గతంలో గంజాయి మత్తులో ఉన్న యువత తల్లి-చెల్లి-పెద్దల తేడా కూడా తెలియని స్థితికి వెళ్లేదని, కుటుంబ వ్యవస్థ, సమాజ భద్రత తీవ్రంగా దెబ్బతిన్నదని... అలాంటి దుర్భర పరిస్థితులను నేడు పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చామని, ఇది ప్రజలందరూ గర్వపడాల్సిన విషయం అని, విజయవాడ నగరంలో కమిషనర్ రాజశేఖర్ బాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత డ్రోన్లు,

వివరాలు 5 లో..

# భూ యాజమాన్యంలో సరికొత్త ముందడుగు

**ఆధునిక సాంకేతికత, రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు**

**భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు**

**భూ వివాదాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కృషి**

**జిల్లా ప్రత్యేక అధికారి, సీసీఎల్ఏ జి.జయలక్ష్మి**

**జి కొండూరు ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** భూ యాజమాన్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని.. ఆధునిక సాంకేతికత సహాయంతో భూ యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పుస్తకాలను రాజముద్రతో అందిస్తోందని ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి, చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) జి.జయలక్ష్మి అన్నారు. మంగళవారం జి.కొండూరు మండలం, గుర్రాజుపాలెంలో జరిగిన రెవెన్యూ గ్రామసభలో సీసీఎల్ఏ జి.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఏపీ రీసర్వే ప్రాజెక్టు కింద రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా భూ యజమానులకు పట్టాదారు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ భూ రికార్డుల డిజిటలైజేషన్, సాంకేతిక ఆధునికీకరణ డేటా ద్వారా భూ సంబంధిత వివాదాలకు చెక్‌పెట్టడంతో పాటు రైతులకు సత్వర సేవలు అందుతాయన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా క్యూఆర్ కోడ్‌తో





కూడిన సరికొత్త పట్టాదారు పుస్తకాలను అందజేస్తున్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖ ద్వారా అత్యంత వేగంగా సేవలందేలా ఏర్పాట్లు చేశామని.. తహసీల్దార్లు, ఆర్‌డీవోలకు కూడా కొన్ని అధికారాలను బదిలీ చేసినట్లు తెలిపారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లనవసరం లేకుండా మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి భూమి వివరాలు తెలుసుకునేందుకు వీలు ఏర్పడిందన్నారు. రెవెన్యూ సేవలతో పాటు సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు వీలుగా జిల్లాస్థాయిలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు సీసీఎల్ఏ జయలక్ష్మి తెలిపారు.

గ్రామాలను వివాద రహితంగా మార్చేందుకు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

శాటిలైట్ టెక్నాలజీ, జియో కోడ్స్ అనుసంధానంతో రాజముద్రతో సరికొత్త పట్టాదారు పాసుపుస్తకాలను భూ యజమానులకు అందజేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. భూ సంబంధ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, గ్రామాలను భూ వివాద రహితంగా మార్చేందుకు ఈ పాసుపుస్తకాలు దోహదం చేస్తాయని.. హద్దులను మార్చేయడం వంటి మోసాలకు తావుండదన్నారు. ప్రకృతి విపత్తులు వచ్చినా అత్యంత కచ్చితత్వంతో మన భూములు, మన హద్దులు భద్రంగా ఉంటాయని వివరించారు. భూ సమాచారం డేటా సెంటర్‌లో భద్రంగా ఉంటుందని.. ఈ డేటాతో రైతులు సత్వర సేవలు పొందేందుకు వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరయ్యారు.

# చిన్నారుల చేతిలో మొబైల్ కాదు... పుస్తకం ఉండాలి ఎన్టీఆర్ జిల్లా.కలెక్టర్ డా. జి. లక్ష్మి శ

**మొదటి పేజీ తరువాయి**

పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటు బాగా పెంచాలన్నారు. వాళ్ళను గ్రంథాలయాలకు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఉద్యమిస్తున్న మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులందర్నీ అభినందించారు. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎన్టీఆర్ జిల్లాలోనూ విద్యాలయాల్లో వారానికి ఒక్కరోజు పాఠ్యాంశేతర పుస్తకాలను చదివే విధంగా ఒక సెషన్ ఏర్పాటు చేసేలా ఉపాధ్యాయుల్ని ప్రోత్సహిస్తామన్నారు. అవకాశమున్న పార్కుల్లో మినీ మొబైల్ గ్రంథాలయాల ఏర్పాటు గురించి పరిశీలించి నిర్ణయం తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా 'జయహో పుస్తకం' పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నవ మల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు యేమినేని వెంకటరమణ సారథ్యం వహించారు. కార్యక్రమంలో మంచికంటి, బండారు విజయ, కాసుల రవికుమార్, సీఏ ప్రసాద్, కాంతి నల్లూరి, పైడిమర్రి విజయ, కందుకూరు రాము, కస్తూరి ప్రభాకర్, కాసుల శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పులిచింతల ప్రాజెక్టు సర్కిల్ నూతన ఎస్.ఇ. రామచంద్రరావుకు అభినందనలు తెలిపిన "ఆళ్ళ" వెంకట గోపాలకృష్ణారావు

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )**పులిచింతల ప్రాజెక్టు సర్కిల్ విస్సన్నపేట నూతన ఎస్.ఇ. గా పి.రామచంద్రరావు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉదయం విజయవాడ జలవనరుల శాఖ ఆవరణలోని రైతు శిక్షణ కేంద్రంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో నూతన ఎస్.ఇ. పి.రామచంద్రరావుకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ కటారి కోటేశ్వరరావు కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టు సర్కిల్ క్రింద నాగార్జునసాగర్ ఎడమ కాలువ 2, 3 జోన్లలోని ఉమ్మడి కృష్ణాజిల్లాలో 3.62 లక్షల ఎకరాల ఆయకట్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం కూడా ఉందని భవిష్యత్తులో చింతలపూడి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తయి నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్లోని 2.36 లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.



# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే వసంత

**నియోజకవర్గంలో ఇప్పటికి రూ. 12.94 కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు**

**తాజాగా 51 మందికి రూ. 35.57లక్షలు మంజూరు**



**మైలవరం ఫిబ్రవరి 03 మనం న్యూస్:** స్థానిక నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికి రూ. 12,94,28,640లు కోట్ల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాజాగా 51 మందికి రూ. 35,57,810లు ఆర్థికసాయం తాజాగా మంజూరైంది. పట్టణంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయం నిజమైన భరోసాగా నిలుస్తోందన్నారు. పేదల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని, అర్హులైన ఒక్కరికీ కూడా అన్యాయం జరగకుండా ప్రభుత్వ సహాయం తప్పకుండా అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెడ్డిగూడెం మండలంలోని 9 మందికి రూ. 2.77 లక్షలు మైలవరం మండలంలోని 10 మందికి రూ. 3.27 లక్షలు, జి.కొండూరు మండలంలోని 9 మందికి రూ. 4.07 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలంలోని 7గురికి రూ. 3.10 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని ముగ్గురికి రూ. 72వేలు, మొత్తం 38 మందికి రూ. 13.96 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ఇవికాక మరో 13 మందికి రూ. 21.61 లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద వైద్య సేవలు, శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికసాయం మంజూరు అయినట్లు వెల్లడించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్స్ తో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట గ్రామంలో రీ సర్వే చేయబడి ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో జారీ చేసిన పాసు పుస్తకాల్లో తప్పిదాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు..అన్ని ఇబ్బందులను అధిగమించి జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో కూడిన పాస్ బుక్ లను రైతులకు నేడు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, తాసిల్దార్ మనోహర్ , జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు మరియు రైతులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన నటులు రాజేంద్రప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఇటీవలే పద్మశ్రీ అవార్డు కు ఎంపికైన అందుకున్న ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ రాజేంద్రప్రసాద్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కళా ప్రస్థానం మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# విజయవాడ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనుల్లో చిన్న కాంట్రాక్టరులు నష్టపోకుండా ఎంపీ కేశినేని శివనాథ్ చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బంది పడకుండా ఎంపీ కేశినేని శివనాథ్ తగు చర్యలు చేపట్టారు. మంగళవారం పార్లమెంట్ లో కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ఆయన కార్యాలయంలో కలిశారు. విజయవాడ ఎయిర్ పోర్ట్ అంతర్జాతీయ టెర్మినల్ నిర్మాణానికి సంబంధించి పనుల జాప్యం కారణంగా పాత కాంట్రాక్టర్ ను మార్చిన నేపథ్యంలో చిన్న చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బంది పడకుండా బిల్లులు మంజూరు చేయాలని కోరారు..కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణం స్పందించిన సంబంధిత అధికారులకు పోన్ లో ఆదేశాలు జారీ చేశారు. రాజస్థాన్ లో స్కూల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం విజయవాడకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోల్డ్ మోడల్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్, పాబుదేవి ఓట్మల్ గోరాజీ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ ప్రవీణ్ కుమార్ జైన్ , ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిశారు. రాజస్థాన్ జాలోర్ జిల్లాలని రేవత్రా ప్రాంతంలో పాబుదేవి ఓట్మల్ గోరాజీ చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిన పాబుదేవి ఓట్మల్ గోరాజీ, గవర్నమెంట్ సీనియర్ సెకండరీ స్కూల్ (గోల్డ్ మెడల్ ) ప్రారంభోత్సవక కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ సీనియర్ సెకండరీ స్కూల్ రాజస్థాన్ ప్రభుత్వానికి అప్పగించినట్లు ప్రవీణ్ కుమార్ జైన్ వారికి తెలిపారు. ఐదు ఎకరాల సువిశాల ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్కూల్ నిర్మించినట్లు వివరించారు. ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి మేరకు కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్కూల్ ప్రారంబోత్సవానికి రావటానిక అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జి. ఎం. హరీష్ బాలయోగి లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# రైతులు, ప్రజల హక్కులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**భూహక్కులు పరిరక్షణకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ — ఆర్డీవో కె. మాధురి**

**తిరువూరు ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ ):** రైతులు ప్రజల హక్కులకు భరోసా కల్పిస్తూ భూ హక్కుల పరిరక్షణకు రాజముద్రతో పట్టాదారులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తిరువూరు ఆర్డీవో కె. మాధురి అన్నారు.

తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తిరువూరు మండలం లక్ష్మీపూరం గ్రామంలో మంగళవారం ఆర్డీవో కె. మాధురి గ్రామ సభ నిర్వహించి మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్డివో మాధురి మాట్లాడుతూ భూమిని నమ్ముకుని బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం అనేది ప్రథమ కర్తవ్యం కావాలని నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని అధికార్లు పని చేసి రైతులకు కొత్త పట్టాదారుల పుస్తకాలు పంపిణీ చేయడంలో భాగస్వాములు కావడం జరిగిందన్నారు. రైతులకు సంబంధించిన పాత పుస్తకాలు



బ్యాంకులో ఉంటే రెవిన్యూ సిబ్బంది స్వయంగా వెళ్ళి పాత పుస్తకాలు రద్దు అ-య్యాయని వాటిస్థానంలో క్రొత్తపుస్తకాలు ఇస్తున్నామని, పాతవి తీసుకుని క్రొత్త పాసుపుస్తకాలు రైతులు సమక్షంలో బ్యాంకు అధికార్లకు అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం లక్ష్మీపూరం గ్రామంలో చౌకధరల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిత్యావసర వస్తువుల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం విజయ వెంకటేశ్వర అగ్రో ఇండస్ట్రీస్ (రైస్ మిల్)ను తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు రికార్డుల నిర్వహణ పరిశీలించి ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అక్రమాలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కె. మాధురి తెలిపారు. కార్యక్రమంలో తిరువూరు తహశీల్దార్ వై. నాగమణి, పిడిఎస్ డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ నేతపై వైకాపా గంజాయి సభ్యుని దాడి

**మైలవరం ఫిబ్రవరి 03 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకునిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గంజాయి సభ్యుడు దాడి చేశాడు. జి.కొండూరు మండలం గడ్డ మడుగు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూదిరెడ్డి సురేష్, తన స్నేహితులతో కలిసి బొర్రగూడెంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో తిరునాళ్లకు వెళ్లి వస్తుండగా, గత రాత్రి స్థానిక పట్టణంలో వైకాపా సభ్యుడు గంజాయి సేవించి వీర విహారం చేశాడు. వెల్వడం గ్రామానికి చెందిన వైకాపా సభ్యుడు వేముల గోపి (26) గంజాయి మత్తులో ఉండి సూదిరెడ్డి సురేష్, అతని స్నేహితులపై దాడి చేశాడు. రాయితో తలపై, మెడపై బలంగా కొట్టాడు. దీంతో సురేష్ తలకు, మెడపై రక్తస్రావమై తీవ్రంగా గాయాలయ్యాయి. మరో వ్యక్తి చిన్ని గిరిరాజుకు స్వల్ప గాయమైంది. కారులో ఉన్న పసుపు కండువా చూసి అతను కావాలని గొడవ పెట్టుకుని దాడి చేసినట్లు బాధితుడు సురేష్ తెలిపాడు. పోలీసు వారు నిందితుడిని అదుపులోకి తీసుకొని సురేష్ ను మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.




# 2025లో గుంటూరులో స్విగ్గీ ఆర్డర్స్‌పై నివేదిక




**గుంటూరు జనవరి 3 మనం న్యూస్:** స్విగ్గీ ద్వారా గుంటూరు ప్రజలు ఆర్డర్ చేశారో తెలుసుకోవడానికి, నగరంలో అభివృద్ధి చెందుతున్న ఆహారపు అలవాట్లు, గడిచిన సంవత్సర రుచికరమైన జ్ఞాపకాలు గుర్తించి ఈ నివేదిక క్లుప్తంగా వివరిస్తుంది. ఒక కస్టమర్ పనీర్ మంచూరియన్ , వెజ్ సాఫ్ట్ నూడుల్స్, వెజ్ స్ప్రింగ్ రోల్స్ ఒక్కొక్కటి 10 ప్లేట్ల చొప్పున, మొత్తం రూ. 10,830 విలువ గల సింగిల్ ఆర్డర్ చేసారు. చికెన్ బిర్యాని నగరంలో అత్యంతగా ఆర్డర్ చేయబడిన వంటకంగా ఏర్పడింది. వెజ్ దోసె, ఇడ్లీలు నగరంలోనే అత్యంతగా ఆర్డర్ చేయబడిన 2వ, 3వ వంటకాలుగా నిలిచాయి. అర్ధరాత్రి ఎక్కువగా తినే అలవాటు కూడా ప్రసిద్ధి చెందుతోంది, దీని ఆర్డర్లు ప్రతి ఏడాది 89.5 శాతం పెరుగుతున్నాయి. స్థానిక రుచులు హృదయాలను దోచుకోవడంతో నగరంలో ఉదయం వేళలు క్లాసిక్ గా నిలిచాయి. ఈ ధోరణులను గురించి స్విగ్గీ ఫుడ్ మార్కెట్ ప్లేస్ ఛీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ భాకూ మాట్లాడుతూ, గుంటూరులో క్లాసిక్స్ పై ప్రేమకు. జాతీయంగా ఇష్టపడే వాటి సౌకర్యానికి మధ్య ఉత్తమమైన సమతుల్యతను చూసామని అన్నారు.

# మోంట్రా ఎలక్ట్రిక్ నుంచి మొట్టమొదటి పిఎం ఈ-డ్రైవ్ సర్టిఫైడ్ ఎలక్ట్రిక్ ట్రక్

**గాంధీనగర్ ఫిబ్రవరి 3 మనం న్యూస్:** మురుగప్ప గ్రూప్‌లో భాగమైన మోంట్రా ఎలక్ట్రిక్, భారత ప్రభుత్వ 'పిఎం ఈ-డ్రైవ్ పథకం కింద సర్టిఫికేషన్ పొందిన దేశంలోని మొట్టమొదటి హెవీ-డ్యూటీ ఎలక్ట్రిక్ ట్రక్ తయారీదారుగా నిలిచి, భారతదేశ క్లీన్ మొబిలిటీ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ విజయానికి గుర్తుగా, కంపెనీ దేశంలోని మొట్టమొదటి పిఎం ఈ-డ్రైవ్ సర్టిఫైడ్ ఎలక్ట్రిక్ హెవీ ట్రక్ 'రైనో 5538 ఈవీ ట్రాక్టర్ ట్రైలర్'ను, భారతదేశపు అతిపెద్ద సిమెంట్, రెడీ-మిక్స్ కాంక్రీట్ కంపెనీ అయిన అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు డెలివరీ చేసింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధిని ముందుకు తీసుకెళ్ళడంలో తన నిబద్ధతను బలోపేతం చేసుకుంది. మాంట్రా ఎలక్ట్రిక్ (టిఐ క్లీన్ మొబిలిటీ) చైర్మన్ అరుణ్ మురుగప్పన్, ఎండి జలజ్ గుప్తా, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ చీఫ్ ప్రొక్యూర్మెంట్ ఆఫీసర్ సత్య రాజ్ సమక్షంలో ఈ మైలురాయిని స్మరించుకున్నారు. మొదటి పిఎం ఈ-డ్రైవ్ సర్టిఫైడ్ రైనో 5538 ఈవీని అరుణ్ మురుగప్పన్ జెండా ఊపి ప్రారంభించి, అల్ట్రాటెక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి మాట్లాడుతూ, భారీ ఎలక్ట్రిక్ వాహనాలవిభాగంలో భారతీయ ఆవిష్కరణల పెరుగుతున్న సామర్థ్యానికి 'పిఎం ఈ-డ్రైవ్' పథకం ఒక నిదర్శనం అని అన్నారు.




# రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై తగు చర్యలు తీసుకోవాలి

**జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై చర్యలు తీసుకోవాలంటూ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వైసీపీ నేతలతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ నాయకులపై జరుగుతున్న దాడులు మరియు తిరుమల లడ్డు అసత్య ప్రచారం మీద స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పట్టణ స్టేషన్ అధికారికి ఫిర్యాదు చేసి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు.




అనంతరం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దౌర్జన్యాలు నేతలఇళ్లపై దాడి చేసి తగలబెట్టటాలు చేస్తున్న కూటమిన్ నేతలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నేతల ఇళ్లపై దాడులు చేయటం తగదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్స్ రాజు, నాయకులు లాహోరీ బద్దు నాయక్, మున్సిపల్ వింగ్ అన్నేపాక మురళి, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడి కందుల సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అ-ప్పారావు, పట్టణ సోషల్ మీడియా సయ్యద్ ఆలీ, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు దారెల్లి మహేష్, మండల స్టూడెంట్ వింగ్ బరిగెల వినోద్, దారెల్లి రాజు, షేక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన పథకానికి విరాళం



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 3 (మనం న్యూస్)** శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి = 1,00,000/- (అక్షరాలా ఒక లక్షా రూపాయలు) విరాళం దాత చల్లా చంద్రమౌళి, సరోజినీ దంపతులు ట్యాంక్ బండ్, హైదరాబాద్ వారు ఆలయ చైర్మన్ వారికి కలిసి విరాళము అందజేసి ఉన్నారు

# మండల విద్యా వనరుల కేంద్రమునకు ఉపాధ్యాయుల సౌకర్యార్థం 20 కుర్చీలు వితరణ

**మైలవరం ఫిబ్రవరి 03 మనం న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రిటైర్డ్ అయిన సందర్భంగా కె. శ్రీనివాస్ రావు, పి. గోపాల్, ఐ. నీలావతమ్మ లు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రమునకు ఉపాధ్యాయుల సౌకర్యార్థం 20 కుర్చీలు మండల విద్యాశాఖ అధికారుల సమక్షంలో అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో ఏం ఈఓ -1 బి, రాజు, ఏం ఈ ఓ - 2 ఎల్. బాలు పాల్గొనడం జరిగింది. వారి యొక్క ధాతృత్వము నకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.




# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి - సిఐటియు

**ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలి... లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**

**మైలవరం ఫిబ్రవరి 03 మనం న్యూస్:** ఈనెల 12వ తేదీ జరుగు దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా చంద్రాల పి హెచ్ సి డాక్టర్ ప్రియాంక కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాడి సాధించుకున్న 29 లేబర్ చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోర్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఏఎన్ఎం మరియు జిఎన్ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశ కార్యకర్తలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, 10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఆశ



కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని, పని భారం తగ్గించాలని కోరారు. అంతేకాకుండా ఈ సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాలు అనేక కార్మిక సంఘాలు పాల్గొంటారని దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకు వచ్చిన రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, పి. హెచ్.సి కార్యదర్శి కోటా రమణ, కోశాధికారి కళ్యాణి, సుజాత, శైలజ, పుష్ప, తెరెజమ్మ, వెంకమ్మ, సిఐటియు మండల కమిటీ సభ్యులు చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి - సిఐటియు

## ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలి లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**మైలవరం ఫిబ్రవరి 03 మనం న్యూస్:** ఈనెల 12వ తేదీ జరుగు దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో భాగంగా చంద్రాల పి హెచ్ సి డాక్టర్ ప్రియాంక కి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పోరాడి సాధించుకున్న 29 లేబర్ చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోర్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఏఎన్ఎం మరియు జిఎన్ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశ కార్యకర్తలకు ప్రమోషన్స్ ఇవ్వాలని, 10లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని, పని భారం తగ్గించాలని కోరారు. అంతేకాకుండా ఈ సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాలు అనేక కార్మిక సంఘాలు పాల్గొంటారని దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకు వచ్చిన రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి జ్యోతి, పి. హెచ్.సి కార్యదర్శి కోటా రమణ, కోశాధికారి కళ్యాణి, సుజాత, శైలజ, పుష్ప, తెరెజమ్మ, వెంకమ్మ, సిఐటియు మండల కమిటీ సభ్యులు చంటి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షుడిగా పేరూరి వెంకట నరసింహ రావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షులుగా జగ్గయ్యపేట పట్ట ణానికి చెందిన ప్రముఖులు బియ్యం కిరాణా వర్తక సంఘం జగ్గయ్యపేట అధ్యక్షులు పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు, కార్యవర్గ సభ్యునిగా కాకరపర్తి సోమేశ్వరరావులు నియమితులయ్యారు. తాడేపల్లి గూడెంలో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు, కాకరపర్తి సోమేశ్వరరావు పదవి స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీకి ఉపాధ్యక్షునిగా తనను ఎంపిక చేసినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ తరఫున ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.





## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షుడిగా పేరూరి వెంకట నరసింహ రావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షులుగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ప్రముఖులు బియ్యం కిరాణా వర్తక సంఘం జగ్గయ్యపేట అధ్యక్షులు పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు, కార్యవర్గ సభ్యునిగా కాకరపర్తి సోమేశ్వరరావు లు నియమితులయ్యారు. తాడేపల్లిగూడెంలో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు, కాకరపర్తి సోమేశ్వరరావు పదవి స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీకి ఉపాధ్యక్షునిగా తనను ఎంపిక చేసినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ తరఫున ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.




# ప్రజలకు పారదర్శకంగా సేవలందించండి..అవినీతికి తావులేకుండా పనిచేయాలి

## సేవల దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** రవాణా శాఖ ద్వారా ప్రజలకు అత్యంత పారదర్శకమైన, నాణ్యమైన అవినీతిరహిత సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ప్రజల నుండి వచ్చిన అభిప్రాయాల సేకరణపై చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులకు రవాణాశాఖ నుండి అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అవినీతికి ఎలాంటి ఆస్కారం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.. డ్రైవర్లు, వాహన యజమానులు కోరుకునే సేవలను సత్వరమే అందించేలా, సేవా దరఖాస్తులను సత్వరము పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని, శాఖకు మంచి పేరు తెచ్చే విధంగా అంకిత భావంతో పనిచేయాలని అధికారులకు కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో ఏ శాఖలోనైనా అవినీతి జరుగుతున్నట్లు తెలితే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ఉద్యోగి అవినీతికి దూరంగా ఉండి, నిజాయితీగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్ కోడ్‌తో కూడిన పోస్టర్లను అతికించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు, ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

# ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడిగా ఈ నెల 8 నామినేషన్ దాఖలు చేయనున్న ఎ.విద్యాసాగర్

## ఎన్‌జీజీవో నేత ఎ.విద్యాసాగర్, డీవీ రమణ ప్యానెల్ నామినేషన్లకు భారీగా తరలిరండి

## జిల్లా అధ్యక్షుడు డీఎస్ఎన్ రెడ్డి కార్యదర్శి పి.రమేష్



**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 3( మనం న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గళం, సుదీర్ఘకాలంగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ నాయకునిగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తూ సంఘానికి వన్నెతెచ్చిన ప్రస్తుత రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలు. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర సంఘానికి జరగనున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న నేపథ్యంలో, నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి భారీయెత్తున ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు హాజరై జయప్రదం చేయాలని ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు డీఎస్ఎన్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్రసంఘానికి ఈ నెల 8న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కార్యవర్గం అత్యవసర సమావేశాన్ని నిర్వహించి నామినేషన్ల కార్యక్రమం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర సంఘానికి జరగనున్న ఎన్నికల్లో ఎ.విద్యాసాగర్, డీవీ రమణల ప్యానెల్ అభ్యర్థులు ఎన్‌జీవో హోమ్‌లో 8వ తేదీ ఉదయం నామినేషన్లు దాఖలు చేయనున్నారన్నారు. ప్రస్తుత రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ దాదాపు 30 ఏళ్లకుపైగా ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ నగర, జిల్లా శాఖల్లో క్రియాశీలక కార్యవర్గ సభ్యునిగా సేవలందించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఉద్యోగ సంఘ నాయకునిగా విద్యాసాగర్ సాగించిన పోరాట పటిమ, ప్రభుత్వంతో స్నేహపూరిత సంప్రదింపులు కారణంగా ఉద్యోగులు ఈ రోజు అనేక ప్రయోజనాలు పొందగలుగుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి పి.రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా విద్యాసాగర్ ప్యానెల్ అభ్యర్థులు నామినేషన్ల కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు తరలివస్తారని, వారితో కలిసి ఉదయం 10.30 గంటలకు విజయవాడ పాత బస్టాండ్ నుంచి భారీ ర్యాలీతో బయలుదేరి గాంధీనగర్‌లోని ఏపీ ఎన్‌జీవో హోమ్‌కు చేరుకొని నామినేషన్లు దాఖలు చేస్తారన్నారు. అనంతరం జింఖానా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నగర అధ్యక్షుడు సీవీఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ఏ కార్యక్రమానికైనా విజయవాడ నగర శాఖ.. జిల్లా శాఖకు సహకరిస్తూ ఆత్మీయ ఆతిథ్యమిస్తూ విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న తరుణంలో నామినేషన్ల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేమూరి ప్రసాద్, బి.సతీష్ కుమార్, బీవీ రమణ, జి.రామకృష్ణ, వి.నాగార్జున, జానీబాషా, ఎం.రాజుబాబు, మధుసూధన రావు, దిలీప్, విశ్వనాథ్, నగరశాఖ కార్యవర్గసభ్యులు పి.రాజశేఖర్, ఎస్‌కే నజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాసరావు, టి.విద్యాసాగర్, ఎస్‌కే ఖాసిం సాహెబ్, జీఎన్‌వీ రత్నకుమార్, బి.విజయశ్రీ, డి.నాగమల్లేశ్వరరావు, కె.శివశంకర్, జి.అనీల్ కుమార్, ఎస్.భాస్కర్‌నాయుడు, ఎస్‌కే మహబూబ్ సుబాని, బి.శ్వేత, నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వి.సాయిరాం జగ్గయ్యపేట నందిగామ తిరువూరు మైలవరం తాలూకా అధ్యక్షులు కుమార్ శ్రీనివాసరావు ప్రకాష్ ఎస్కే ఖాదీర్ , కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఉయ్యూరు ఫిబ్రవరి 3 (మనం న్యూస్):** ఉద్యోగులు కార్మికులు కర్షకులు ఐక్యంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కే శివ నాగేంద్రం పిలుపునిచ్చారు. మంగళవారం ఉయ్యూరు లోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న సన్న కారు రైతులతో పాటు కౌలు రైతులు ఈ నెల 12న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడుపోతే మన రాష్ట్రంలో టిడిపి జనసేన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు కేంద్రానికి వత్తాసు పలుకుతున్నాయని లేబర్ కోడ్ బిల్లులలో పార్లమెంటులో అనుకూలంగా ఓటు వేశా యని లేబర్ కోడ్ ల అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ పెద్ద ముఠా వర్కర్స్ యూనియన్ స్కీం వర్కర్ల యూనియన్ పారిశుద్ధ్య కార్మికుల యూని యన్ కౌలు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు పలు ప్రజా సంఘాలు సమావేశంలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు రత్నం భాస్కరరావు అన్నే సుబ్బారావు పడాల లక్ష్మణరావు మహిళా సంఘం బాధ్యులు బి కీర్తి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవారి లడ్డు కల్తీపై అసెంబ్లీలో చర్చించాలి: గడ్డంరాజు డిమాండ్

**మచిలీపట్నం ఫిబ్రవరి 3 (మనం న్యూస్):** ఈ నెల 11న జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశానికి వైసీపీ పార్టీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరై, తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ అంశంపై చర్చించాలని మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై సీబీఐ దర్యాప్తు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికను అసెంబ్లీలో చర్చకు తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రతి సమస్యను కుల రంగు పూసి రాజకీయ రచ్చ చేయాలనే వైసీపీ నాయకుల ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని గడ్డంరాజు అన్నారు. ప్రజలను రెచ్చగొట్టి గొడవలు సృష్టించి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలనే వైసీపీ నాయకుల కుటిల ప్రయత్నాలను కూటమి నాయకులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కించపరిచేలా, “అదేదో గుడి... అదేదో లడ్డు” అంటూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన తీరు సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరినీ అవమానించే విధంగా ఉందని విమర్శించారు. అసెంబ్లీలో కల్తీ నెయ్యితో లడ్డు తయారీ అంశంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటుపై చర్చించాలని జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తీర్మానించడం అభినందనీయమని గడ్డంరాజు తెలిపారు.



# కృష్ణా జిల్లాలో తొలిసారి కార్నియల్ డొనేషన్ సెంటర్ ప్రారంభం

**మచిలీపట్నం ఫిబ్రవరి 3 (మనం న్యూస్)** కృష్ణా జిల్లాలో తొలిసారిగా మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కార్నియల్ డొనేషన్ సెంటర్‌ను జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం (చీూజదీ)లో భాగంగా శుక్రవారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న నేత్రదాన శిబిరాలలో సేకరించిన నేత్రాలను భద్ర పరచడంతో పాటు భవిష్యత్తులో కార్నియల్ మార్పిడి శస్త్రచికిత్సలకు మార్గం సుగమం చేయడం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ ఐ డొనేషన్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్, పీవీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ టిటికే రెడ్డి మరియు



ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆశలత సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ జి. భానుమూర్తి మాట్లాడుతూ, ఐ డొనేషన్ సెంటర్ ప్రారం భంతో పాటు త్వరలోనే కార్నియల్ ట్రాన్స్ ప్లాంటేషన్‌కు అవసరమైన ఆధునిక శస్త్రచికిత్స పరికరాలు కూడా అందుబాటు లోకి రానున్నాయని తెలిపారు. తదుపరి నిర్వహించిన అవగాహన సదస్సులో నేత్రదాన ప్రాముఖ్యత, దాని అవసరం, సామాజిక బాధ్యతపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్, డాక్టర్ ఆశలత, డాక్టర్ నిరంజన్, డాక్టర్ శేషు కుమార్, డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ లీలా ప్రసాద్ విపులంగా వివరించారు. అగర్వాల్ ఐ హాస్పిటల్ మేనేజర్ రాజీవ్ మాట్లాడుతూ, కృష్ణా జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు నేత్రదాన ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, స్ఫూర్తి ఫౌండేషన్, కొల్లు ఫౌండేషన్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కృష్ణా జిల్లా మరియు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అగర్వాల్ ఐ హాస్పిటల్‌కు చెందిన సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని, మరణించిన వ్యక్తుల నుంచి నేత్రదానం చేయాలనుకుంటే నాలుగు గంటల లోపల ఐ డొనేషన్ సెంటర్‌ను సంప్రదిస్తే వెంటనే టెక్నీషియన్లు వచ్చి నేత్రాలను సేకరించి భద్రపరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలను అందజేయడం విశేషంగా నిలిచింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ఆసుపత్రి సిబ్బందికి జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ భానుమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత జీఎస్టీ ఫైలింగ్ శిక్షణ..

## స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్, ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ మధ్య ఒప్పందం.

## స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావు

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 3( మనం న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వ 'జీరో పావర్టీ పీ 4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) చొరవలో భాగంగా, 'బంగారు కుటుంబం' పథకం కింద నిరుద్యోగ యువతకు ఉచిత జీఎస్టీ ఫైలింగ్ శిక్షణ అందించేందుకు స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ సపఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ మధ్య మంగళవారం లైలా కాలేజ్ ఆడిటోరియం ఎదురుగా గల స్థానిక వెంకటేశ్వర కాలనీలో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ కార్యాలయంలో అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది.

ఈ భాగస్వామ్యం ద్వారా నిరుద్యోగ యువతను స్వయం ఉపాధి దిశగా



ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ఉచిత శిక్షణ ఇవ్వాలని టాక్స్ బార్ అసోసియేషన్ లక్ష్యంగా పెట్టుకుంది. స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావు సమక్షంలో, ఫౌండేషన్ సీఈఓ జె. విజయలక్ష్మి ,ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ చెరుకూరి కుటుంబరావు మాట్లాడుతూ జీఎస్టీ ఫైలింగ్‌లో ఒక నెల రోజుల ఉచిత శిక్షణ ఉంటుందని, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు లేదా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులు వివిధ వ్యాపార సంస్థలకు సంబంధించి నెలవారీ జీఎస్టీ రిటర్నులను ఫైల్ చేస్తూ స్వయం ఉపాధిని పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ సెక్రటరీ సురేష్ కుమార్, ట్రెజరర్ ఫణి కుమార్, జీఎస్టీ ట్రైనర్ చక్ర రమణ మరియు స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

12,000 సీసీ కెమెరాల నిఘాతో, పాత ఇళ్లు, పాడుబడ్డ పార్కులు, మారుమూల ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించిన గంజాయి బ్యాచ్‌లు, బ్లేడ్ బ్యాచ్‌లను పూర్తిగా అణిచివేసినట్లు.. డ్రగ్స్‌కు బానిసలైన వారిలో చాలా మందిని సరైన మార్గం లోకి తీసుకురావాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో రిహ్యాబిలిటేషన్ సెంటర్లకు పంపించామని, శిక్షతో పాటు సంస్కరణ కూడా ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన లోపాలు, సమస్యలను ఈ 20 నెలల ఎన్డీఏ పరిపాల నలో గణనీయంగా నియంత్రించగలిగి నందుకు సంతోషంగా ఉందని.నేడు మహిళా పోలీస్ అధికారులతో కలిసి 500 కిలో మీటర్లకు పైగా సైకిల్ యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని, ఈ ఉద్యమంలో పోలీస్ సిబ్బంది, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేటర్లు, మంత్రులు అందరూ ప్రజల మధ్యే ఉండి బాధ్యతగా

# డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర 510 కిలోమీటర్ల ఎనిమిదవ రోజు ప్రారంభం

పాల్గొంటున్నారని, గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు ప్రజా ప్రతినిధులు -ప్రజలు అందరం కలిసి ఈ పోరాటాన్ని విజయవంతం చేస్తామని. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లా డుతూ. ఈ డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్ర 34 రోజుల పాటు కొనసాగుతుందని, ఐదు మంది మహిళా పోలీస్ అధికారులు సైకిళ్లపై ప్రయాణిస్తూ 510 కిలోమీటర్ల మేర ఎన్టీఆర్ జిల్లా అంతటా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని. భాగంగా మొత్తం 29 ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, పోలీస్ శాఖగా డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకంగా 2018 నుంచి నేటి వరకు డ్రగ్స్ నియంత్రణ చర్యలు మరింత కఠినంగా కొనసాగుతు న్నాయని... రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు పంపించి దాదాపు 200 మందికి కౌన్సె లింగ్, అవసరమైన మెడికే షన్ అందిం చామని. ఇది కేవలం పోలీస్ కార్యక్రమం మాత్రమే కాకుండా భారీ స్థాయి సామాజిక బాధ్యత ఉద్యమం అని, నగరంలోని అన్ని హాట్‌స్పాట్లలో కార్డ్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిఘా పెంచినట్లు, ఈ ఉద్యమంలో ఆటో డ్రైవర్స్ అసోసియేషన్, ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అసోసియేషన్, ఎన్జీవోలు, బ్యాంక్ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, విద్యార్థులు అన్ని వర్గాలను భాగస్వా ములుగా చేస్తున్నా మని... ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఏడాదిన్నర కాలంలో డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంలో కీలక పాత్ర పోషించిన 23 మందిపై పీడీ యాక్ట్ ప్రయోగించి ఏడాది పాటు జైలుకు పంపామని, డ్రగ్స్ విషయంలో ఏ పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని, దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకే యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని.. సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు పోలీస్ శాఖకు ఎప్పటి కప్పుడు అందిస్తున్న సహకారం వల్లే, ఈ నియోజకవర్గంలో అవాంఛనీయ సంఘట నలు తగ్గించగలుగుతున్నామని కమిషనర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.. అడ్మిన్ డీసీపీ, ఎస్ పి లు, ఇతర ఉన్నతాధికారులు, రిటైర్డ్ పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు సహా సుమారు 3,000 మంది పాల్గొని ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు.

# వార్డు సచివాలయ ఉద్యోగులకు శిక్షణ అవసరం

## పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకుడికి ఎంప్లాయిస్ ఫెడరేషన్ వినతి

**కొండపల్లి, ఫిబ్రవరి 3, (మనంన్యూస్)** గ్రామ సచివాలయాల నుంచి పురపాలక పరిధిలోని వార్డు సచివాలయాలకు ఎంపికైన ఉద్యోగులకు సమగ్ర శిక్షణ అందించాలని గ్రామ--వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. జాని పాషా కోరారు. మంగళవారం నాడు కొండపల్లి పురపాలికలో జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల సమీక్షా సమావేశానికి హాజరైన రాజమహేంద్రవరం పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకులు సి. హెచ్. నాగనరసింహారావును ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామ సచివాలయాల నుంచి వార్డు సచివాలయాలకు బదిలీ అయిన ఉద్యోగులకు పురపాలక చట్టాలు, పురపాలక ఆన్‌లైన్ పోర్టల్‌తో పాటు ఆయా విభాగాల వారీగా జాబ్ చార్ట్ ప్రకారం కనీసం రెండు వారాలపాటు పూర్తి స్థాయి శిక్షణ అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డు పరిపాలనా కార్యదర్శులు, వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులు, వార్డు సంక్షేమ-విద్యా కార్యదర్శులు, వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ కార్యదర్శులు, వార్డు సౌకర్యాల కార్యదర్శులకు శిక్షణ అత్యవసరమని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన ప్రాంతీయ సంచాలకులు త్వరలోనే శిక్షణకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసి వెంటనే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్ల ధర్నా

**నందిగామ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ ) :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. నందిగామ స్త్రీ శిశు సంక్షేమ శాఖ యు. డి. సి సత్యనారాయణ మూర్తి కి వినతిపత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్ల. అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్ల కు కనీస వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినాదాలు. అనంతరం సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అభివృద్ధి కార్యా లయం నుంచి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ గా వచ్చిన అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.




# గంజాలవారిపాలెం అగ్ని బాధిత కుటుంబానికి లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయూత

**మచిలీపట్నం, ఫిబ్రవరి 3 (మనం న్యూస్) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గంజాలవారిపాలెంలో జనవరి 23వ తారీకు సాయంత్రం గ్యాస్ లీకేజ్ తో సర్వస్వం కోల్పోయిన కారు డ్రైవర్ పేరం విజయ్ కుమార్(38) కుటుంబానికి మంగళవారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ చేయూత అందించారు. గంజాల వారిపాలెం చెందిన పేరం విజయ్ కుమార్ తన భార్య ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. జనవరి 23 తారీకు సాయంత్రం ఇంటిలో గ్యాస్ లీకేజ్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోయింది. పిల్లలు పుస్తకాలతో సహా మొత్తం అగ్నికి ఆహుతి అయిపోయింది. రెండు లక్షలకు పైగా నష్టం కలిగింది. కుటుంబ సభ్యులు ప్రాణాలతో బయటపడ్డారు. పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సహాయ కార్యక్రమాన్ని



మచిలీపట్నంలో ఏర్పాటు చేసింది. బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బట్టలు, బియ్యం, వంట సామాగ్రి, నగదును అందించారు. చలమలశెట్టి చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం అందించిందని మిగిలిన స్వచ్ఛంద సంస్థలు దాతలు కూడా బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వ నిధులతో బాధిత కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేసి అందించాలని జిల్లా కలెక్టర్ ను బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లా వెంకట సుబ్బారావు పేరం రాజు, కొల్లా వెంకట రాంబాబు, కోమిరిపాలెం శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 జాతీయ సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు



**వత్సవాయి ఫిబ్రవరి 3 మనం న్యూస్:** వత్సవాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరికృష్ణ కి వినతిపత్రం ఇస్తు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు కట్టుబానిసలుగా మార్చేల లేబర్ కోడ్ లను తెచ్చింది. దీని వలన కార్మికులు ఇప్పటికే ఉన్న హక్కులను కోల్పోతారు. కావున లేబర్ కోడ్స్ రద్దు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, కార్మిక చట్టాల అమలు చేయాలని 20 ఏళ్ళగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం చెల్లించడం లేదు. చట్ట బద్ధమైన సౌకర్యాలు అమలు జరగడం లేదు. అనారోగ్యం పాలైనా, కుటుంబంలో ఎవరికైనా సుస్తీ చేసినా సెలవులు ఇచ్చే పరిస్థితి లేదు. 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తున్నది. మోటివేషన్ చేస్తే చాలు అనే పేరుతో నియమించిన ఆశా వర్కర్లు నేడు అన్ని రకాల పనులు ఊపిరి సలపకుండా చేయాల్సి వస్తుంది. ఆశాల ఆందోళన ఫలితంగా వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్లు, ఇన్సూరెన్స్, వయోపరిమితి పెంపు. గ్రాట్యుటీ జీఓలు ప్రభుత్వం విడుదల చేసింది. కానీ సాధారణ సెలవులు, మట్టి ఖర్చులు తదితర డిమాండ్స్ అంగీకరించినప్పటికీ నేటికి జీఓలు విడుదల కాలేదు. లేబర్ కోడ్స్ రద్దుచేయాలి. కార్మిక చట్టాలను పటిష్ట పరచాలి. కనీస వేతనం ఇవ్వాలి. పర్మినెంట్ చెయ్యాలి. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టబద్ధమయిన సౌకర్యాలు కల్పించాలి. ఆశా వర్కర్ల నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి. సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి. ఆరోగ్య రంగానికి జిడిపిలో 6% నిధులు కేటాయించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలి. ప్రజా సంపదను కాపాడాలి. ఆశాలకు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి ఎ.ఎన్.ఎం, జి.ఎన్.ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు జి.నాగేశ్వరి కార్యదర్శి కే. శ్రీ లక్ష్మి, కిరణ్ కుమారి, శైలజా, సుజాత, జానకి ,ఉమా, రాధ , సౌజన్య, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ ల పై 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

## మాజీ మంత్రి వెలంపల్లి నగర మేయర్ భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు, నాయకులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 3 ( మనం న్యూస్ )** దేవదేవుడి ప్రసాదాన్ని కించపరిచిన వారి పై క్రిమినల్ కేసులు కట్టాలి. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని అవమానించిన వ్యక్తి చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లు హిందువుల ద్రోహులు - వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఇసుక, రేషన్, మద్యం, మట్టి దోపిడీ చేసే వ్యక్తి కేశినేని చిన్ని. తిరుపతి ప్రసాదాన్ని కించపరిచే విధంగా,అవమానించే విధంగా పదే పదే మాట్లాడుతున్నా చంద్రబాబు,పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లపై కేసులు కట్టాలని కోరుతూ రాష్ట్రా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మాజీ దేవాదాయ శాఖ మంత్రి పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు 2 టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చిన్నకొండలరావుకి మంగళ వారం నాడు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్య కర్తలతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తరపున ఏదైతే పవిత్రమైన ఆ దేవదేవుడి ప్రసాదం లడ్డులో పందికొవ్వు, యానిమల్ ఫ్యాట్,చేప నూనె కలిసింది అని చెప్పి పదే పదే,సుమారుగా ఒక సంవత్సర కాలం నుంచి,గత సంవత్సరం సెప్టెంబర్ 18వ తారీకు నుంచి ఇప్పటి వరకు కూడా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,నారా లోకేష్ ముగ్గురు కూడా తిరుపతి ప్రసాదాన్ని కించపరిచే విధంగా, అవమానించే విధంగా పదే పదే మాట్లాడుతున్నారన్నారు. వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశామన్నారు. మొన్నసిట్ నివేదికలో ఏదైతే నేషనల్ ల్యాబ్స్ నుంచి ఒకటి హర్యానా నుంచి,ఒకటి గుజరాత్ నుంచి –రెండు ల్యాబ్స్ నుంచి కూడా రిపోర్ట్ వచ్చింది. దాంట్లో ఎక్కడా కూడా యానిమల్ ఫ్యాట్ లేదు అనేది ధ్రువీకరిం చారన్నారు. అయినా గానీ ఈ కూటమి ప్రభుత్వం వెంకటేశ్వర స్వామి మీద భక్తి ఉంటే ఈ పనులు చేయరు వాళ్ళు అని తెలిపారు. ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చాకే ఆ నెయ్యి శాంపిల్ తీయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకే ఆ నెయ్యి ట్యాంకర్ రావడం,ఈ ప్రభుత్వం వచ్చాకే ఆ ట్యాంకులు పంపించడం,ఈ ప్రభుత్వం వచ్చాకే అంటే ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే మళ్ళీ వాటిని వాడారని కూడా నివేదికలో పొందుపరచడం జరిగిందన్నారు. ఒకవేళ గనుక ఇందులో మీరు అనుకున్న విధంగా కల్తీ ఉంటే,ఆ తప్పు ఈ కూటమి ప్రభుత్వానిదే అని అన్నారు. దేవదేవుడికి అపచారం చేసింది కూటమి ప్రభుత్వమే దుయ్య బట్టరు. ఇదంతా కూడా ప్రజలు గమనించాలని కోరారు. గత మూడు రోజుల నుంచి చెప్తున్నాను,ఇది తప్పు, ఎక్కడా కూడా యానిమల్ ఫ్యాట్ కలవలేదని అన్ని ల్యాబ్ రిపోర్ట్స్ ఇచ్చాయి అని చెప్పి. అయినా కానీ చంద్రబాబు నాయుడు,అతను చేసేది తప్పని తెలుసు,దేవుణ్ణి అవమానిస్తున్నాడని తెలుసు, అయినా కానీ పదే పదే దీని మీద మాట్లాడుతూ,ప్రజలు ఏదైతే ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత ప్రజలందరికీ కూడా నిజం తెలిసిందన్నారు. కానీ అతను చెప్పిన అబద్ధాన్ని నిజం చేయాలనే ఒక దుష్సంకల్పంతో రోడ్డు మీద బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. మొన్న నిన్న చెప్తున్నట్టు వెంకటేశ్వర స్వామిని రోడ్డు మీదకు లాగుతు న్నారన్నారు. అని చెప్పి. రోడ్డు మీద బ్యానర్లు కట్టింది ఎవరండి రోడ్డు మీద బ్యానర్లు కట్టింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మరి వెంకటేశ్వర స్వామికి అంత అపరాధం చేస్తుంది ఎవరూ? చంద్రబాబు నాయుడు కాదా అని అన్నారు. వెంకటేశ్వర స్వామిని ప్రపంచ వ్యాప్తంగా కూడా అవమానించిన వ్యక్తి, కించపరిచిన వ్యక్తి, అన్ని విధాలా కూడా అపచారాలు చేస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడే అని దుయ్యబట్టరు.

విజయవాడ పార్లమెంట్లో ఇంత దద్దమ్మ ఎంపీని ఎప్పుడు చూడలేదు మన విజయవాడ ఎంపీ సూట్ వేసుకొని ఢిల్లీలో మాట్లాడుతున్నాడు. సూట్ వేసుకున్నంత మాత్రాన అతను సూట్ వేసుకున్న మనిషి కాదన్నారు. ఎంపీ మన కేశినేని చిన్ని,నాకు తెలిసి విజయవాడ పార్లమెంట్లో ఇంత దద్దమ్మ ఎంపీని ఎక్కడా చూడలేదన్నారు. మనం ఎక్కడా కూడా ఇంత దద్దమ్మ ఎంపీ ని చూడలేదు ఎందుకంటే ప్రతి దాంట్లో దోపిడీయే. గతంలో మన విజయవాడ పార్లమెంటుకి మంచి మంచి ఎంపీలు చేశారు. వీళ్ళ అన్నయ్య కూడా బాగా చేశాడన్నారు. పదేళ్ళు వాళ్ళ అన్నయ్య తెలుగుదేశం పార్టీ ఎంపీ అయినా కానీ ఎక్కడా కూడా అవినీతి గానీ,ఇటువంటి ఇసుక దోపిడీ గానీ,భూ కబ్జాలు గానీ,ఇటువంటి రౌడీజం గానీ ఎప్పుడూ చేయలేదన్నారు.

ఈ ఎంపీ వచ్చాక ఎన్టీఆర్ జిల్లాను భ్రష్టు పట్టించాడన్నారు. చిన్ని మాట్లాడుతాడు నిన్న జోగి రమేష్ మీద దాడి జరిగితే,వాళ్ళ పార్టీ వాళ్లే కావాలని చేయించుకు న్నారు అని చెప్పి అన్నారు. మరి ఆ 40 మంది తెలుగుదేశం పార్టీ మీద ఏదో చిన్న కేసు పెద్ద కేసు, ఒక కేసైతే పెట్టారు కదా ఇబ్రహీంపట్నం లో,ఎందుకు పెట్టారు కేసు వాళ్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చేసి రాజమర్యాదలతో కూర్చోబెట్టారు. వాళ్లు మీ పార్టీ వాళ్ళు కాదా అని ప్రశ్నించారు. వాళ్ళందరికీ చక్కగా కాఫీలు, టీలు ఇచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు. అదే మా పార్టీ వాళ్ళు చేసి ఉంటే... మరి మీ తెలుగుదేశం వాళ్ళ మీద కొంతమంది మీదైనా సరే చిన్న చిన్న కేసులు ఎందుకు పెట్టావయ్యా కేశినేని చిన్ని అని ప్రశ్నించారు.

నీ యొక్క అవినీతి గురించి మేము చెప్పాల్సిన పనిలేదు. మీ తిరువూరు ఎమ్మెల్యే చెప్పాడు ఇసుక దోపిడీ,రేషన్ దోపిడీ,మద్యం దోపిడీ,మట్టి దోపిడీ,ఈ ఎన్టీఆర్ జిల్లాలో వనరులన్నీ కూడా దోచుకుంటున్న వాడు ఎవడన్నా అంటే కేశినేని చిన్ని అన్నమాట అని ఎద్దేవా చేసారు. ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న వనరులన్నీ కూడా దోచుకున్న వ్యక్తి కేశినేని చిన్నినే దాంట్లో ఎటువంటి డౌట్ లేదన్నారు.

# అసత్యప్రచారాలు చేస్తున్నవారిపై కేసులు నమోదు చేయాలి

## *మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్*

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** టీటీడీ ప్రసాదం లో జంతు కొవ్వు కలిసిందనీ సీఎం చంద్రబాబు అబద్ధాలు ప్రచారం చేశారుని చంద్రబాబు,పవన్ కళ్యాణ్ కలిసి జగన్ పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని. సీబీఐ ఇచ్చిన రిపోర్ట్ లో వాస్తవం తెల్సింది. కూటమి నేతలు చెప్పింది పచ్చి అబద్ధం అని ప్రజలకు స్పష్టంగా అర్థం అయింది. డైవర్షన్ పాలిటిక్స్ కోసం అంబటి రాంబాబు ఇంటి పై దాడి చేశారు. టీడీపీ నేతలు కర్రలు,, రాడ్లు తో దాడి చేశారు అక్కడ ఉన్న హీట్ వాతావరణంలో నోరుజారి మాట్లాడారు వెంటనే క్షమాపణ కోరారు. ఇంటిలో మహిళలు ఉంటే అదికూడా చూడకుండా ఇల్లు తగలబెట్టారు. అదే విధంగా జోగి రమేష్ ఇంటిపైకూడ అన్యాయంగా దాడి చేశారు. నారా లోకేష్,,ఎంపీ కేసినేని చిన్ని ఆధ్వర్యంలో జోగి రమేష్ ఇంటిపై దాడి జరిగింది. విజయవాడలో పెట్రోల్ బాంబు సంస్కృతి తీసుకొచ్చారు. ఎంపీ ఇప్పుడు అమాయకుడులాగ మాట్లాడుతున్నాడు



చిన్ని లాంటి వ్యక్తి ఎంపీ గా ఉండటం మన దౌర్భాగ్యం. ఎంతోమంది గొప్ప వ్యక్తులు విజయవాడకు ఎంపీ గా చేశారు. చిన్ని పేరు తలిస్తేనే సెటిల్మెంట్ లు,,అవినీతి, అక్రమాలు, దందలు గుర్తుకు వస్తాయి. దాడి చేసిన వారంతా చంద్రబాబు,,కేశినేని చిన్ని కి దగ్గరగా ఉన్నవారేని అవినాష్ అన్నారు వీళ్లు బరోసా ఇవ్వబట్టే వారు దాడి చేశారు ఇలాంటి నీచమైన సంస్కృతి గతంలో ఎప్పుడు చూడలేదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు లడ్డు ప్రసాదం పై చేసిన అసత్యలకు వెంటనే బహిరంగ క్షమా పణలు చెప్పాలి టీడీపీ గుండాలతో పోలీ సులు మంతనాలు జరిపి దాడికి సహకరించారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందిని పోలీసులు ఆదివారం నాడు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేసే సమయంలో వారిని టీడీపీ నేతలకు అప్పచెప్పి దాడులకు సహకరించేలాగ చేశారు ని అవినాష్ పేర్కొన్నారు. మేము వేసుకుంది పోలీస్ యూనిఫాం అని నమ్మితే దాడి చేసిన వారిని నడిరోడ్డు పై నడిపించి అరెస్ట్ చేయండి ఇంకా మూడు సంవత్సరాలు మాత్రమే ఉంది తరువాత అంత మాదే అని గుర్తుంచుకోవాలి కూటమి నేతలు ఎగిరితే ఏమి చేయాలో మాకు తెలుసు రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తాం పోలీస్ అధికారులు రిటైరైన వదిలి పెట్టం జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. పవన్ కళ్యాణ్ కావాలనే పార్టీ శ్రేణులను ఉసి గొలుతున్నడు. ప్రజలు నమ్మించే పరిస్థితి లో లేరు అని కూటమి నేతలు గ్రహించాలి ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు ఉన్న పరిస్థితి గతంలో బీహార్ లో ఉండేది. దాడి చేసిన వారు ఎవరో కళ్ళ ముందు కనిపిస్తున్న పోలీసులు ఏమి చేయలేకపోతున్నారు కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర నాయకులు కడియాల బుచ్చిబాబు, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ,, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై తగు చర్యలు తీసుకోవాలి

## జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు అరాచకాలపై చర్యలు తీసుకో వాలంటూ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వైసీపీ నేతలతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైసీపీ నాయకులపై జరుగుతున్న దాడులు మరియు తిరుమల లడ్డు అసత్య ప్రచారం మీద స్థానిక నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పట్టణ స్టేషన్ అధికారికి ఫిర్యాదు చేసి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై



దౌర్జన్యాలు నేతలఇళ్లపై దాడి చేసి తగలబెట్టటాలు చేస్తున్న కూటమిన్ నేతల పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నేతల ఇళ్లపై దాడులు చేయటం తగదని అన్నారు.

పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల అధ్యక్షులు బూడిద నరసింహా రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ఓర్స్ రాజు, నాయ కులు లాహోరీ బద్దు నాయక్, మున్సిపల్ వింగ్ అన్నేపాక మురళి, పట్టణ యువజన విభాగ కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుడి కందుల సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నే అప్పారావు, పట్టణ సోషల్ మీడియా సయ్యద్ ఆలీ, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు దారెల్లి మహేష్, మండల స్టూడెంట్ వింగ్ బరిగెల వినోద్, దారెల్లి రాజు, షేక్ బాబు, పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై దండయాత్ర ఎనిమిదవ రోజ సైకిల్ యాత్రలో భాగంగా యోగా

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )** ఎనిమిదవ రోజు అయిన సత్యనారాయణపురం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు శారదా కళాశాల జంక్షన్ వద్ద డ్రగ్స్ వద్దు యోగా ముద్దు అనే నినాదంతో యోగా నిర్వహించారు. బ్రహ్మ కుమారీస్ నుండి బి.కే.పద్మజా బి.కే.రాధ ఆధ్వర్యంలో 400 మందితో ప్రాణాయామం అనంతరం యోగా ట్రైనర్ నిహారిక చే చిన్న చిన్న ఆసనాలతో యోగా చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కే.జి.వి.సరిత ఈగల్ ఎస్.పి. నగేష్ ఏ.డి.సి.పి. జి.రామకృష్ణ నార్త్ ఏ.సి.పి. స్రవంతి రాయ్, ఇన్స్పెక్టర్లు లక్ష్మి నారాయణ ,వెంకటేశ్వర్లు , చిన్న కొండలరావు నరేంద్ర , ఎస్.పి.ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. మాట్లాడుతూ. డ్రగ్స్ రహిత సమాజం నిర్మించాలనే ధ్యేయంతో ఈ డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం




చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. డ్రగ్స్ పై ఎటువంటి సమాచారాన్ని అయిన 112 కు గాని 1972 కి గాని తెలియజేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ https://events.ntrpolice.in/ లాగిన్ అయ్యి రిజిస్టర్ అవ్వలని తెలియజేశారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏపీ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షుడిగా పేరూరి వెంకట నరసింహ రావు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 3 మనం న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ ఉపాధ్యక్షులుగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ప్రముఖులు బియ్యం కిరాణా వర్తక సంఘం జగ్గయ్యపేట అధ్యక్షులు పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు, కార్యవర్గ సభ్యునిగా కాకరపర్తి సోమేశ్వరరావు లు నియమితులయ్యారు. తాడేపల్లిగూడెంలో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు, కాకరపర్తి సోమేశ్వరరావు పదవి స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా పేరూరి వెంకటలక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్యాత్మిక కమిటీకి ఉపాధ్యక్షునిగా తనను ఎంపిక చేసినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ తరపున ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.